ప్రజాశక్తి

గురువారం 12 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల



జగన్‌తో బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

ప్రజలకు అండగా ఉందాం..

జిల్లా నేతలతో వైసిపి అధినేత వైఎస్.జగన్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'ప్రజలకు అండగా ఉండే సమయం ఆసన్నమైంది. ప్రజల తరుపున పోరాటాలకు సిద్ధంగా ఉండండి' అని వైసిపి అధినేత వైఎస్.జగన్ జిల్లా పార్టీల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధ వారం నాడు తాడేపల్లిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరున్నర నెలల్లో కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. ప్రజల్లో ఇంత తిరుగుబాటు వస్తుందని ఊహించలేదన్నారు. రైతులు, పిల్లలు, మహిళలు తమకు ఇచ్చిన హామీలు తాలూకు ఏదీ? అని అడుగుతున్నారని గుర్తుచేశారు. చంద్రబాబు గానీ, తెలుగుదేశం నేతలు గానీ సమాధానం చెప్పలేక వాటిని పక్కదారి పట్టించేందుకు ఏదో ఒక విషయాన్ని తెరపైకి తెచ్చి గోబెల్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఒక నెలలో తిరుపతి లడ్డును తెచ్చారని, తర్వాత మదనపల్లి ▶ 3లో

మాన్యం భూములు మాయం

- 17 ఎకరాల దేవాదాయ, ధర్మాదాయ భూములు అన్యాక్రాంతం
- రెవెన్యూ రికార్డులు తారుమారు
- స్మశాన స్థలం కబ్జా
- సగం ఊరచెరువు హుష్ కాకి
- నిద్రావస్థలో అధికార యంత్రాంగం

ఆక్రమిత చెరువు స్థలంలో నిర్మించిన గృహాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఊరి బాగు కోసం కొందరు పాటు పడుతుంటే.. మరికొందరు ఊరినే ఊడ్చేస్తున్నారు. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం దాతల దాతత్వంతో కేటాయించిన దేవాదాయ, ధర్మాదాయశాఖ భూములు కొందరు స్వార్ధపరుల పరాధీనమవుతున్నాయి. ఊర చెరువును సగానికి పైగా ఆక్రమించారు. శ్మశాన స్థలాన్ని పూర్తిగా ఆక్రమించేశారు. కొన్నేళ్లుగా ఈ తతంతం జరుగుతున్నా.. అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తోంది. నాగులుప్పలపాడు మండలం, మద్దిరాల ముప్పాళ్ళకు చెందిన వ్యక్తి సమాచార హక్కు చట్టం ద్వారా ప్రయత్నం చేయగా అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

మండలంలో సుమారు 700 ఎకరాలకు పైగా దేవాదాయ, ధర్మాదాయ, ప్రభుత్వ భూములు అన్యాక్రాంత మైనట్లు లెక్కలు చూపుతున్నాయి. మద్దిరాల ముప్పాళ్ళ గ్రామంలోనే సుమారు రూ.3.5 కోట్లు విలువ చేసే 17 ఎకరాల దేవాదాయ, ధర్మాదాయ భూములు అన్యాక్రాంత మయ్యాయి. వేర్వేరు సర్వేనెంబర్లకు సంబంధించిన భూరికార్డులు సైతం తారుమారయ్యాయి. 350 సర్వే నెంబరులో 1.40 ఎకరాల స్మశాన భూమిని కూడా మాయం చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖకు కేటాయించిన 12.23 ఎకరాల భూములు 12 మంది వ్యక్తులతో పాటు ఇతరుల పేరున అడంగల్‌లో నమోదు చేయడం



ADL012148041289

Date : 24/08/2021

సర్వే నెంబరు 351 ... 12.2300 ... ఖాతా నెం. 1431

Verified by BATCHALA VENKATA RAMANA RAO

Certified By

అడంగల్‌లో ఎక్కిన 12 మంది పేర్లు

ఆశ్చర్యం కలిగిస్తోంది.

340 సర్వే నెంబరులో ఊరచెరువుకు సంబందించిన 5.40 ఎకరాల విస్తీర్ణంలో సగంపైగా ఆక్రమణకు గురైంది. అక్కమ్మ అమ్మవారి దేవస్థానానికి సంబంధించి 350 సర్వే నెంబరులో ఉన్న 3.55 ఎకరాల భూములపై అక్రమార్కులు కన్నేశారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ పాలకులకు గానీ, రెవెన్యూ అధికారులకు గానీ, ఎండోమెంట్ అధికారులకు గానీ ఎవరికీ పట్టడం లేదు.

12.23 ఎకరాల భూముల్లో పక్కాగృహాల నిర్మాణం

గ్రామ సర్వేనెంబరు 351 సర్వే నెంబర్‌లో పూర్వీకులు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం 12.23 ఎకరాలు దేవాదాయ, ధర్మాదాయ శాఖకు అందించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో సదరు భూమికి జెట్టి తిరుపతి వెంకన్నతో పాటు మరొకరిని ట్రస్టీగా పేర్కొంటూ 1950 ప్రాంతంలో డాక్యుమెంట్ నెంబర్ 1884 సిపి 43 ప్రకారం ఇంకొల్లు సబ్‌రిజిష్టార్ కార్యాలయంలో రిజిష్టర్ చేసి ▶ 3లో

పోరాటాలే ఎజెండాగా..

ప్రజలకు అండగా సిపిఎం

- గత మహాసభ నుంచి ఇప్పటికి అనేక ఆందోళనలు, ఉద్యమాలు
- సాగునీటి ఆందోళనలు మొదలు కనీస సౌకర్యాల కల్పన వరకూ సమగ్ర దృష్టి
- వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన కేంద్ర, రాష్ట్ర నేతలు
- జిల్లా ఆర్థిక, సామాజిక స్థితిగతులపైనా ప్రజారక్షణ భేరి పేరుతో అధ్యయనం

ఈ నెల 13 నుంచి జరగనున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చీమకుర్తిలో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇప్పుడు రాజకీయ పార్టీ అంటే అధికారమా? ప్రతిపక్షమా? అనే చర్చ మాత్రమే ఉంటుంది. అధికారం ఉంటే దోచుకోవడం.. దాచుకోవడం. అదే ప్రతిపక్షంలోకి వెళితే మళ్లీ ఎన్నికల వరకూ అడ్రసు లేకుండా పోవడం సహజమైంది. అందుకు భిన్నంగా ప్రజాసమస్యలపై పోరాటాలే ఎజండాగా.. ఉద్యమాలే ఊపిరిగా సాగే వామపక్షాల్లో కీలకభూమిక పోషించే పార్టీగా జిల్లాలో సిపిఎం ముందుంది. ఇప్పుడు పార్టీ జిల్లా మహాసభలను చీమకుర్తిలో జరుపుకునేందకు సన్నాహాల్లో పార్టీ నాయకత్వం నిమగ్నమైంది. గత మహాసభ నుంచి ఇప్పటివరకూ పార్టీ తరపున చేపట్టిన ఉద్య మాలు, ఆందోళనలను పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ 'ప్రజాశక్తి'కి వెల్లడించారు. గత మహాసభ జరుపుకునే నాటికి సిపిఎం పశ్చిమ, తూర్పు కమిటీలుగా ఉంది. మార్కాపురం, అద్దంకి పట్టణాల్లో ఆయా జిల్లాల మహాసభలు జరిగాయి. అనంతరం 2022 మే నెలలో పార్టీ రెండు కమిటీలను విలీనం చేశారు. తిరిగి ప్రకాశం జిల్లా కమిటీగా ఏర్పాటైంది. అప్పటి నుంచీ జిల్లా కార్యదర్శిగా సీనియర్‌నేత హనీఫ్ కొనసాగుతున్నారు. జిల్లాలో సిపిఎం చేపట్టిన కార్యక్రమాలు, ఆందోళనలు వాటి పర్యవసానంగా ప్రజలకు జరిగిన ఉపకారం ఏమిటన్నది చూస్తే.. ప్రజాసమస్యలపై సమరశీల పోరాటాలనే చేపట్టింది. జిల్లా సమగ్రాభివృద్ధిని ఆకాంక్షిస్తూ దొనకొండ నుంచి ఒంగోలు వరకూ అనేక పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లోని నియోజక వర్గాలను కలు పుతూ పాదయాత్ర చేపట్టారు. భూసమస్యలు, ప్రజా సమస్యలు, తాగునీరు, సాగునీరు, ఉపాధి, వలసలు, సాగునీటి ప్రాజెక్టుల సమ స్యలు, ఫ్లోరిన్, కిడ్నీల వ్యాధులు, గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు, హాస్టళ్ల, రైతుల గిట్టుబాటు ధరలు, కార్మికుల సమస్యలు ఇలా అనేక రకాలుగా అర్జీలు అందాయి. వాటన్నింటికీ అధికారులను నివేదించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టారు. పాదయాత్రలో వచ్చిన సమస్యలను మీడియాకూ వెల్లడించారు. ఇక జిల్లాలో కీలకమైన వెలిగొండ ప్రాజెక్టుపై పాదయాత్రలోనూ తర్వాత అనేక ▶ 3లో

పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం రాత్రి బైటాయించిన గిరిజన మహిళలు

మోసం చేయడానికి

సరిపోదా శనివారం.?

- వారాల పేరుతో భారీ మోసం
- 300 మందికి పైగా బాధితులు
- 20 లక్షలకు పైగా దోచుకున్న వైనం
- శింగరాయకొండ పోలీస్‌స్టేషన్ వద్ద గిరిజనుల ఆందోళన



నందిని పొదుపు సంస్థ ఇచ్చిన కార్డు

ప్రజాశక్తి-శింగరాయకొండ

వాళ్లంతా నిత్యం పని చేసుకుంటేనే నోటిలోకి ముద్ద దిగేది.. అలాంటి గిరిజనులను శనివారం పేరుతో కార్డు ఇచ్చి దోచుకున్నారు. మొత్తం 300 మంది వద్ద సుమారు రూ.20 లక్షలకు పైగా డబ్బులు కట్టించుకున్నారు. ఒక్క రూపాయి కూడా తిరిగివ్వలేదు. మోసం విషయం తెలుసుకున్న గిరిజనులు శింగరాయకొండ పోలీసుస్టేషన్ వద్ద బుధవారం రాత్రి బైటాయించారు.

ఉలవపాడుకు చెందిన నందిని పొదుపు గ్రూపు వాళ్ల గిరిజన కాలనీలే టార్గెట్ చేశారు. తాము ప్రతి శనివారం వస్తామని.. వారం వారం రూ.50 నుంచి మీకు ఇష్టం వచ్చినంత కట్టుకోవాలని చెప్పారు. కొన్నాళ్ల తర్వాత వడ్డీలన్నీ కలిపి వేల రూపాయలు మీకు వస్తాయని నమ్మబలికారు. నాలుగు సంవత్సరాల నుంచి శనివారం శనివారం డబ్బులు తీసుకెళుతున్నారు. ఎన్నాళ్లయినా కూడా ఎవరికీ ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వకపోవడంతో మోసపోయామని ఆలస్యంగా తెలుసుకున్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పొట్లూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ▶ 2లో

మోసం చేయడానికి సరిపోదా శనివారం.?

(మొదటిపేజీ తరువాయి)

శింగరాయకొండలోని బాధిత గిరిజన కాలనీ వాసులంతా శింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఎస్ఐ బి మహేంద్రను కలిసి సమస్యను వివరించారు. పోలీసులు నందిని పొదుపు సంస్థ అధినేత నందినిని కూడా అక్కడికి పిలిపించారు. పోలీసుల సమక్షంలో ప్రతి ఒక్కరి వద్ద వివరాలు సేకరించారు. శింగరాయకొండ మండలంలోని పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని బాల్‌రెడ్డినగర్, మల్లికార్జున్ నగర్, గుజ్జుల యలమందరెడ్డి నగర్, బింగినపల్లి గిరిజన కాలనీకి చెందిన దాదాపు 300 మంది మహిళల వద్ద సుమారు 20 లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లు లెక్కల్లో తేల్చారు. అయితే పోలీసులు ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాలో కూడా అమాయక గిరిజనులు మోసపోయినట్లు గుర్తించారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్:254/2023

నేలపాటి సునీత ...పిటీషనర్ / వాది

వర్సెస్

ఇత్తడి ఏసయ్య ...రెస్పాండెంట్ / ప్రతివాది

To,

ఇత్తడి యేసయ్య తండ్రి కోటయ్య, వయసు 42సం, హిందూ, బేల్దారి, నివాసం: బొద్ధి కూరపాడు గ్రామం, తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 19-12-2024దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే:19-12-2024దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది :11-12-2024

వాయిదా తేదీ:19-12-2024 **ఇట్లు**

ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 467/2024

ఇన్

ఓ.ఎస్. 196/2023

రొడ్డా రోషిరెడ్డి .... వాది/పిటీషనర్

వర్సెస్

1) గంటా వెంకటమ్మ మరియు ఇద్దరు
......ప్రతివాదులు/రెస్పాండెంట్లు

టు,

ప్రపోజ్డ్ పార్టీ

ఉడుముల నాగార్జునరెడ్డి, తండ్రి: కాశిరెడ్డి
నివాసం: చెన్నారెడ్డిపల్లి గ్రామం, తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషన్‌ను, పిటీషనర్/వాది ప్రపోజ్డ్ పార్టీ అయిన నిన్ను, 3వ ప్రతివాదిగా చేర్చుమని పై నెంబరు దావాలో, పిటీషన్ ఐ.ఎ. 467/2024 దాఖలు చేయగా, కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినా ముట్టని కారణంగా పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున తేదీ: 30-12-2024 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
ఇ.శారద, అడ్వకేట్
మార్కాపురం- 523316.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:: ONGOLE
(Application for reference of a Dispute to Arbitration)

A.R.C.No.80/2023

Between:
Subhakruthi Chit Fund (P) Limited, Ongole Rep. by its Branch Manager/ Foreman ....Disputant

Vs

Narala Gopal Reddy & Others ...Opponents

To

OPPONENT No.2

Palanati Venkata Ramana Reddy, S/o. P.Venkata Narayana Reddy, D.No.2/20A, Bogolu Village, Ardaveedu Mandal, Prakasam District-523333.

Please take notice that the above Dispute is filed against Opp-2 of you and Four others or recovery of Rs. 4,31,739/- (Rupees Four Lakhs Thirty One Thousand Seven Hundred and thirty Nine only) and the same is posted on 21-12-2024 for the appearance you i.e. Opp-2 Before the Deputy Registrar of Chits on that day the matter will be heard and decide exparty basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)
M/s. Subhakruthi Chit Fund (P)Limited, Ongole Rep. by its Branch Manager/Foreman

---

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 229/2024

చౌదూరి వెంకట సుబ్బారెడ్డి .. వాది

వర్సస్

నలభం ఆదిలక్ష్మమ్మ వగైరాలు .. ప్రతివాదులు

To

ప్రతివాదుల చిరునామా

D1)నలభం ఆదిలక్ష్మమ్మ భర్త లేట్ రామిరెడ్డి, హిందూ, వయస్సు 70సం. లు, గృహిణి, తురిమెళ్ళ గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

D2)నాగిరెడ్డి నాగేశ్వరి భర్త కోటా రెడ్డి, హిందూ, వయస్సు 50సం. లు, గృహిణి, తురిమెళ్ళ గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 17-12-2024 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 11-12-2024 **ఇట్లు**

శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 624/2023

బోధనపు రామిరెడ్డి ..వాది

వర్సస్

బోధనపు నరసింహారెడ్డి మరికొందరు ..ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా

D1)కర్నాటి నారాయణమ్మ భర్త లేట్ దస్తగిరిరెడ్డి, వయస్సు 65 సం. లు, పూసలపాడు గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

D2)కర్నాటి గిరీషరెడ్డి తండ్రి లేట్ దస్తగిరి రెడ్డి, వ్యాపారం, వయస్సు 45 సం. లు, పూసలపాడు గ్రామం,బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహార నిమిత్తము దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించు చున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ సమన్లు నిమిత్తం వాయిదా 19-12-2024వ తేదీన యుండి యున్నది. సదరు తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించేదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 11-12-2024 **ఇట్లు**

శ్రీమతి కాల్వ సత్య సులోచన
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9490040889

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ.నెంబర్:482/2021

ఇన్

ఓ.ఎస్.నెంబర్:190/2021

మామిడి వెంకటేశ్వర్లు ... పిటీషనర్ / వాది

వర్సెస్

తిప్పినేని వెంకటేశ్వర్లు ... రెస్పాండెంట్ / ప్రతివాది

To,

తిప్పినేని వెంకటేశ్వర్లు తండ్రి వెంకట నరసయ్య, వయసు 66సం, హిందూ, నివాసం: కరవాది గ్రామం, ఒంగోలు మండలం ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ దావా తేదీ : 18-12-2024దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు పిటిషన్ మరియు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 18-12-2024దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుటమీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది :11-12-2024

వాయిదా తేదీ:18-12-2024 **ఇట్లు**

ఎస్.ఎం బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 299/2024

IN

O.S.No : 229/2024

చౌదూరి వెంకట సుబ్బారెడ్డి .. పిటిషనర్ / వాది

వర్సస్

నలభం ఆదిలక్ష్మమ్మ వగైరాలు
.. రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా

R1)నలభం ఆదిలక్ష్మమ్మ భర్త లేట్ రామిరెడ్డి, హిందూ, వయస్సు 70సం. లు, గృహిణి, తురిమెళ్ళ గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

R2)నాగిరెడ్డి నాగేశ్వరి భర్త కోటా రెడ్డి, హిందూ, వయస్సు 50సం. లు, గృహిణి, తురిమెళ్ళ గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 17-12-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ :11-12-2024 **ఇట్లు**

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:: ONGOLE
(Application for reference of a Dispute to Arbitration)

A.R.C.No.81/2023

Between
Subhakruthi Chit Fund (P) Limited, Ongole Rep. by its Branch Manager/ Foreman .....Disputant

Vs

Singamsetty Suresh & Others ......Opponents

To

OPPONENT No.1

Singamsetty Suresh, S/o. S.Venkateswarlu,Plot No.242, Rajiv Gruha Kalpa, 4th line, Koppolu Road, Ongole, Prakasam District-523001.

OPPONENT No.2

Tatikonda Srinivasa RaoS/o. Venkata KrishnaD.No. 17-53,Dwaraka Nagar, Addanki, Prakasam District-523201.

Please take notice that the above Dispute is filed against Opp-1 & Opp-2 of you and Four others for recovery of Rs.5,51,589/- (Rupees Five Lakhs Fifty One Thousand Five Hundred and Eighty Nine Only) and the same is posted on 21-12-2024 for the appearance you i.e. Opp-1 & Opp-2 before the Deputy Registrar of Chits on that day the matter will be heard and decide exparty basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)
M/s. Subhakruthi Chit Fund (P)Limited, Ongole Rep. by its Branch Manager/Foreman

---

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR:: ONGOLE
(Application for reference of a Dispute to Arbitration)

A.R.C. No.79/2023

Between
Subhakruthi Chit Fund (P) Limited, Ongole Rep. by its Branch Manager/ Foreman .....Disputant

Vs

Bainagari Hemalatha & Others ...Opponents

To

OPPONENT No.3

Peram Sinivasa ReddyS/o Narayana ReddyAmbavaram VillageGiddalur Mandal, Prakasam District-523357

Please take notice that the above Dispute is filed against Opp-3 of you and Four others for recovery of Rs.4,85,541/- (Rupees Four Lakhs Eighty Five Thousand Five Hundred and Forty One only) and the same is posted on 21-12-2024 for the appearance you i.e. Opp-3 before the Deputy Registrar of Chits on that day the matter will be heard and decide exparty basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)
M/s. Subhakruthi Chit Fund (P)Limited, Ongole Rep. by its Branch Manager/Foreman

---

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా పెద్ద చెర్లోపల్లి మండలం వడ్డెపాలెంకు చెందిన బత్తుల రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లుకు చెందిన DD 566538 నెంబర్ గల పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికేట్, 070755238 నెంబరు గల ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్ లు కనిగిరి నుంచి వడ్డె పాలెం కు బస్సులో వెళ్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈకింది చిరునామా కు తెలియపరచగలరు.

ఇట్లు
బత్తుల రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు
వడ్డె పాలెం, పెద్ద అలవలపాడు పోస్ట్,
పెద్ద చెర్లోపల్లి మండలం, ప్రకాశం జిల్లా.
మొబైల్ నెంబర్: 6300353414

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO: 1687/2023

in

O.S.NO: 624/2023

బోధనపు రామిరెడ్డి .. పిటిషనర్/వాది

వర్సస్

బోధనపు నరసింహా రెడ్డి మరికొందరు
.. రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా

R1)కర్నాటి నారాయణమ్మ భర్త లేట్ దస్తగిరి రెడ్డి, వయస్సు 65 సం. లు, పూసలపాడు గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

R2)కర్నాటి గిరీషరెడ్డి తండ్రి లేట్ దస్తగిరి రెడ్డి, వ్యాపారం, వయస్సు 45 సం. లు, పూసలపాడు గ్రామం,బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనర్ పిటిషన్ పరిహార నిమిత్తము పిటిషన్ దాఖలు చేసి మీకు నోటీసులు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించుచున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీకు నోటీసుల నిమిత్తం వాయిదా 19-12-2024వ తేదీన యుండి యున్నది. సదరు తేదీన ఉదయం 10:30ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించేదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 11-12-2024 **ఇట్లు**

శ్రీమతి కాల్వ సత్య సులోచన
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9490040889

SRI SARASWATHI COLLEGE OF EDUCATION (B.Ed)

Sri Saraswathi nagar,Tallur(vill&MD), Prakasam(Dist) -523264
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website:srisaraswathibedcollege.com,CELL:9848879655,8919145066.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026 . Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position:		
	Category-B (Management quota)	- 25 SEATS
	Category-A (spot admissions).	- 75 SEATS
	EWS Quota	- 10 seats

Principal

SHAIDA COLLEGE OF EDUCATION (B.Ed)

DARSI (V) Kurichedu Road, DARSI (M), Prakasam(Dist) -523247
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website:smeducationalsociety.com,CELL:9848985128,9603994212.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position:		
	Category-B (Management quota)	- 25 SEATS
	Category-A (spot admissions).	- 76 SEATS
	EWS Quota	- 10 seats

Principal

ప్రజలకు అండగా సిపిఎం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్ర మాలు చేపట్టారు. నిర్వాసితులకు పరిహారాలు, ప్యాకేజీలు ఇవ్వాలని నిరంతర ఆందోళనలు, సదస్సులు చేపట్టారు. పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలను సందర్శించారు. నిర్వాసితులతో నిర్వహించిన సదస్సుల్లోనూ పాల్గొన్నారు. వెలిగొండకు రూ.2 వేల కోట్లు ఇవ్వాలని, నిర్వాసితులకు ప్యాకేజీలు ఇచ్చి నీటిని విడుదల చేయాలని సిపిఎం జాతీయ, రాష్ట్ర నేతలు కోరారు. నిర్వాసితుల పక్షాన సిపిఎం గట్టిగా నిలబడింది. ఇక గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయాయి. ప్రాజెక్టును సిపిఎం నేతలు రైతుసంఘం నేతలతో కలిసి సందర్శించారు. గుండ్లకమ్మ గేట్ల మరమ్మతులు చేయాలని, నిర్వహణపై దృష్టిపెట్టాలని, నిధులు కేటాయించాలని కోరుతూ నాగులుప్పలపాడు నుంచి పాదయాత్ర జరగ్గా పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొన్నారు. కొమ్మమూరు, కారంచేడు కాలువల ఆధునీకరణ పనులు చేపట్టాలని ఆందోళనలు చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం భూసమస్యలు, ఉపాధి, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలపై ఆందోళనలు చేపట్టగా సిపిఎం వాటికి అండగా నిలిచింది. పామూరు, సిఎస్‌పురం, హనుమంతునిపాడు, ముండ్లమూరు, మార్కాపురం తదితర మండలాల్లో భూసమస్యలు, ఇళ్లస్థలాలపై ఆందోళనలు చేపట్టారు. సిఎస్‌పురం ఎస్టీకాలనీని ఖాళీ చేయించేందుకు అధికారులు ప్రయత్నించగా సిపిఎం స్థానిక కమిటీ గట్టిగా అడ్డుకొని బాధితులకు అండగా నిలిచింది. దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులను ఎప్పటికప్పుడు ఖండించారు. శింగరాయకొండ మండలంలో జరిగిన ఘటనలపైనా సిపిఎం ఆందోళనలు చేపట్టింది. కరువు, అధిక వర్షాలకు రైతులు నష్టపోయిన సందర్భాల్లో సిపిఎం రాష్ట్ర నేతలు జిల్లాకు వచ్చి రైతులకు జరిగిన నష్టాలను కళ్లారా చూశారు. రైతులను ఆదుకోవాలని రైతుసంఘం చేపట్టిన ఆందోళనల్లో సిపిఎం కీలకపాత్ర పోషించింది. రైతులకు అండగా నిలిచింది. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని ఆ సంఘం చేపట్టిన సదస్సులు, ఇతర పోరాట కార్యక్రమాల్లోనూ సిపిఎం అండగా ఉంది. తాగునీరు, సాగునీటి కోసం మహిళలు, రైతులు రోడ్డెక్కారు. ఇలాంటి ఆందోళనలు ఎక్కడ జరిగినా సిపిఎం వెంటనే వెళ్లి వారికి మద్దతుగా నిలిచింది. ఫ్లోరిన్ వల్ల కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న అంశంపైనా కనిగిరి ప్రాంతంలో ఆందోళనలు చేపట్టారు. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ చేపట్టిన అధ్యయనాలకు, కలెక్టరేట్ వద్ద చేపట్టిన ఆందోళనల్లోనూ సిపిఎం సంఘీభావంగా పాల్గొంది. అనేక సమస్యలపై సాగిన రౌండ్‌టేబుల్ సమావేశాల్లోనూ సిపిఎం నేతలు పాల్గొని తమ వాణిని వినిపించారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలపై ప్రజారక్షణభేరి పేరుతో యాత్రలు చేపట్టారు. రాష్ట్ర నేతలూ హాజరయ్యారు. పలు నియోజకవర్గ కేంద్రాల్లో సదస్సులు జరిగాయి. 189 గ్రామాల్లో సమస్యలపై అధ్యయనం చేశారు. అన్ని రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి నివేదించారు. ఇక జిల్లా వెనుకబాటుగా గుర్తించాలని, జిల్లాకు రూ.10 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ ఆందోళనలు చేపట్టారు. అయితే ఇటీవలే కేంద్రం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించింది. ఇక ప్రజలపై పన్నుల రూపంలో మోపే భారాలపైనా స్పందించి ఆందోళనలు చేపట్టింది. ఇంధన ధరలు, విద్యుత్‌ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్నులు, యూజర్‌ఛార్జీలకు వ్యతిరేకంగా సిపిఎం నగరాల్లో ఆందోళనా కార్యక్రమాలు చేపట్టింది. మురికివాడల్లో పేదలకు కనీస సౌకర్యాలు కల్పన కోసం పలు కార్యక్రమాలు చేపట్టి వాటిని అధికారుల దృష్టికి తీసుకుపోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, మురా కార్మికులు, గ్రానైట్ కార్మికులు ఇలా ఏ రంగంలో కార్మికులు తమ సమస్యలపై పోరాటాలు చేస్తున్నారో వారందరికి సంఘీభావంగా నిలిచింది. ఉద్యోగులు చేపట్టిన పోరాటాలకు మద్దతు ప్రకటించింది. ఇలా అన్ని రకాల సమస్యలపై సిపిఎం సమగ్రదృష్టితో పోరాటాలు చేపట్టింది. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా శక్తివంచన లేకుండా ముందుకు సాగుతోంది.

ప్రజలకు అండగా ఉందాం..

(మొదటిపేజీ తరువాయి)

ఫైల్స్.. నవంబరులో తన కుటుంబ విషయం తెరపైకి తేగా డిసెంబరులో రేషన్‌బియ్యం వ్యవహారాన్ని తెచ్చి రాజకీయం చేస్తున్నారన్నారు. అన్నీ డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉంది మనమా? వాళ్లా.? అనేది ఆలోచించాలన్నారు. రేషన్‌బియ్యం విషయం తీసుకుంటే కలెక్టర్లు, సబ్‌కలెక్టర్లు దాటుకుని పోర్టుకు ఎలా పోతాయన్నారు. అక్కడ వీరి మద్దతుతో ఉన్న కేంద్రం సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కదా? ఉన్నదన్నారు. రైతులు ధాన్యం పండించగా పోర్టు నుంచి బియ్యం ఎప్పటి నుంచో ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. ఇందులో కొత్త విషయం ఏమీ లేదన్నారు. బియ్యం ఎగుమతుల్లో రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఎప్పటి నుంచో ఉందన్నారు. దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. వాస్తవానికి పేదలు తినే బియ్యం ఇంటి వద్దకే ఇచ్చే పథకం పెట్టగా దాన్ని ఎత్తేశారన్నారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ పోతున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యం ఆర్‌బికేల వద్దనే అమ్ముకునేలా మన ప్రభుత్వంలో చేస్తే దాన్ని కూడా ఎత్తేశారన్నారు. ఇప్పుడు విద్యుత్‌ఛార్జీలు పెంచారన్నారు. ఈ తరుణంలో పార్టీని సమాయత్తం చేస్తూనే ప్రజల తరుపున నిలబడాలన్నారు. వారికి భరోసాగా ఉండాలని కోరారు. ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని కోరారు. ఈనెల 13న జరిగే రైతుల పోరాటం, 27న విద్యుత్‌ఛార్జీలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన, వచ్చే నెల 3న జరిగే ఫీజు పోరు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

మాన్యం భూములు మాయం

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. అప్పట్లోనే గ్రామ అవసరాలకు సం బంధించి మరో 1.40 ఎకరాలు స్మశానం కోసం కేటాయించినట్లు సమాచారం ఉంది. కాలగమ నంలో తాలూకాల స్థానంలో మండలాలు ఏర్పడ టం, మునసబు, కరణాల వ్యవస్థ రద్దయిన క్రమంలో రికార్డులను మాయం చేసినట్లు తెలు స్తోంది. సదరు భూమిపై కన్నేసిన కొందరు గుట్టు చప్పుడు కాకుండా ధర్మాదాయ భూములను అధికారుల సహకారంతో తమ పేర్లపై అడం గల్‌లో నష్టించుకున్నారు. గ్రామానికి చెందిన 12 మంది అనువంశకం కింద 5.30 ఎకరాలు నమోదు చేయించుకోవడం గమనార్హం. మొత్తం 6.93 ఎకరాలు ఇతరుల కింద అడంగల్‌లో నమోదు కావడం వెనుక రెవెన్యూశాఖ దేవా దాయ, ధర్మాదాయ శాఖ అధికారులకు పెద్దఎ త్తున ముడుపులు ముట్టినట్లు ఆరోపణలున్నాయి. ఈ భూముల్లో స్థానికులు పక్కాగృహాలు నిర్మిం చుకోవడం, మరికొందరికి విక్రయించడం జరుగు తున్న వైనాన్ని మండవ వేణు గ్రీవెన్స్ సెల్ ద్వారా అధికారుల దష్టికి తీసుకెళ్లినా యంత్రాంగం పట్టించుకోకపోవడం గమనార్హం.

అనుమతులు లేకుండా సిసి రోడ్డు నిర్మాణం

ఈ భూమికి సంబంధించి రెవెన్యూ, దేవాదా యశాఖ అధికారులకు, కలెక్టరుకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి ఇటీ వల కొందరు ఎటు వంటి ముందస్తు అనుమతులు అనుమతి లేకుండా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీనిపై అధికా రులకు పలుమార్లు ఫిర్యాదులు వెళ్లగా ఎట్టకేలకు వివాదస్ప దమైన స్థలంగా పేర్కొంటూ రోడ్డు నిర్మాణం నిలిపివేయించారు.

స్మశాన స్థలం మాయం

స్మశానానికి సంబంధించిన 1.40 ఎకరాల భూమి కూడా మాయం చేశారు. గతంలో రికార్డు ల్లో స్మశాన స్థలంగా నమోదై న భూమి తర్వాత రికార్డుల నుండి మాయమవడం గమనార్హం.

ఊర చెరువు స్థలం హుష్ కాకి

సర్వే నెంబరు 341కు సంబంధించి పూర్వీ కులు 5.40 ఎకరాలు గ్రామ అవసరాల నిమిత్తం చెరువుకు కేటాయించారు. రీసర్వే రీసెటిల్ మెంట్ రిజిష్టర్ ప్రకారం ఛారిటబుల్ చెరువుగా నమోదు చేశారు. ఈ భూమిలో సగానికి పైగా ఆక్రమణకు గురైంది. సర్వేనెంబరు 350లో 3.55 ఎకరాలు శ్రీఅక్కమ్మ అమ్మవారి దేవస్థానం భూములపై అక్ర మార్కుల కన్నుపడింది. సర్వేనెంబరు 342/బిలో 1.20 ఎకరాలు దేవాదాయ, ధర్మాదాయ శాఖ భూములుగా నమోదు కాగా ఆ భూములు సైతం అక్రమార్కుల చెరలో ఉన్నట్లు తెలుస్తోంది.

రెవెన్యూ రికార్డులు తారుమారు

సర్వేనెంబరు 351కి సంబంధించి లభ్యమై న రికార్డుల ప్రకారం అప్పటి గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా పరిధిలో రీసర్వే అండ్ రీసె టిల్ మెంట్ రిజిష్టర్ డాక్యుమెంట్ 3039 ప్రకా రం ధర్మదాయ తోపుగా జెట్టి తిరుపతి వెంకన్న తో పాటు మరొకరు ట్రస్టీగా నమోద య్యారు. ఇంకొల్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డు లు కూడా దీనినే ధ్రువీకరిస్తున్నాయి. ఆర్ ఎస్ఆర్‌లో రికార్డు అయిన వివరాలు తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం వెన క మతలబు ఏమిటో అర్ధం కాని పరిస్థితి. రెవె న్యూ రికార్డుల్లో సమాచారం లేనప్పుడు అడం గల్‌లో 12 మందితో పాటు మరికొందరి పేర్లు ఎలా నమోదయ్యాయనేదే ప్రశ్న.

రికార్డులు పరిశీలిస్తాం..

దేవాదాయ శాఖ ఇఒ రజని

తోపునకు సంబంధించి 351 సర్వేనెంబరు లో 22 ఏ1సి రికార్డుల్లో నమోదు కాలేదు. దాని కి సంబంధించి ఆర్ఎస్ఆర్ రికార్డులు పరిశీలి స్తాం. 22ఏ1సిలో నమోదు చేసి ఆక్రమణకు గురైన భూములపై తగుచర్యలు తీసుకుంటాం.

చర్యలు తీసుకుంటాం..

తహశీల్దార్ ప్రవీణ్ కుమార్

భూముల ఆక్రమణపై 351 సర్వేనెంబరుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి.. తదు పరి చర్యలు తీసుకుంటాం.

పూర్వీకులు ఇచ్చిన భూములు కాపాడాలి

సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్

గ్రామ అభివృద్ధి అవసరాల రీత్యా పూర్వీకులు దేవాదాయశాఖకు, స్మశానానికి ఇచ్చిన స్థలాలు అన్యాక్రాంతం అయినట్లు సమాచారం ఉంది. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి.. ఆ భూములను కాపాడాలి.

ఆక్రమణకు గురైన భూములు కాపాడాలి

మండవ వేణు, ఎం ముప్పాళ్ళ

పూర్వీకులు అప్పట్లో గ్రామ అవసరాలకు భూములను దానంగా ఇచ్చారు. ఆర్ఎస్ఆర్‌లో పూర్తి ఆధారాలు ఉన్నాయి. కాలక్రమంలో ఈ భూ ములు ఆక్రమణకు గురయ్యాయి. అడంగల్‌లో కూడా 12 మంది పేర్లు నమోదుచేశారు. అందు లో ఉన్న స్మశానస్థలం కూడా పూర్తిగా ఆక్రమణకు గురైంది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు స్మశానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన భూములను కాపాడాలి.

సొనలో పడి చేనేత కార్మికుడు మృతి

ప్రజాశక్తి-వేటపాలెం : మూత్ర విసర్జన చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు సొనలో పడి చేనేత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దేశాయిపేటలో జరిగింది. వేట పాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. దేశాయిపేట పంచాయితీ రామనగర్‌కు చెందిన మద్దకం రమేష్ (38) మంగళవారం రాత్రి తన ఇంటి నుంచి కూతవేటు దూరంలో ఉన్న సొన వద్దకు మూత్ర విసర్జనకని వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి సొనలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు గుర్తించి రమేష్‌ను హుటాహుటిన చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య మద్దకం ఈశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం కలవకూర్ రోడ్డులోని బట్టీల మూల మలుపు వద్ద జరిగింది. చిమ్మిరి బండ గ్రామానికి చెందిన సుంకర రాజారావు తన ద్విచక్ర వాహనంపై ముండ్లమూరు మండలంలోని మారెళ్ల గ్రామానికి వెళ్తున్నాడు. బట్టీల మూలమలుపు వద్ద జెసిబిని ద్విచక్రవాహనం ఢీకొనడంతో రాజారావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కి సమాచారం అందించారు. క్షతగాత్రుడికి 108 సిబ్బంది హరిబాబు ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోస్ట్ మెన్‌కు గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు: రోడ్డు ప్రమాదంలో పోస్ట్ మెన్‌కు స్వల్ప గాయాలు య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని మద్దిపాడు జాతీ య రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... రాచవారిపాలెంలో పోస్ట్ మాన్‌గా విధులు నిర్వహిస్తున్న మనోజ్ ఒంగోలు వెళుతుండగా మార్గమధ్యలో మద్దిపాడు దాటిన తర్వాత జయ ఐటిఐ కాలేజీ వద్ద ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో మనోజ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు.

పత్రికా ప్రకటన
జూనియర్ సివిల్ జడ్జి కోర్టు - వినుకొండ
ఓ.యస్ నెం. 111/2021

పిటీషనర్ :
బత్తుల సురేష్ అలియాస్ సురేష్ బాబు .... వాది
ఎదిరి
బత్తుల శ్రీను .... ప్రతివాదులు

టు:
బత్తుల శ్రీను, తండ్రి ఏడుకొండలు,
డోర్ నెం.2-43, గవర్నమెంటు స్కూలు వెనుక,
వెస్ట్ వీరాయపాలెం గ్రామం, కుర్చేడు మండలం,
ప్రకాశం జిల్లా,

పై నెంబరు దావాలో మీపై ఇందలి వాది ప్రోనోటు బాకీ నిమిత్తము దావా వేసియున్నారు. మీకు దావా సమను అందుటకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు బత్తాలు కట్టినను మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు తెలియజేయునది ఏమనగా ది.20-12-2024న వాయిదా అయ్యియున్నది. సదరు వాయిదాకు మీరు స్వయంగాను లేక మీ న్యాయవాది ద్వారాను పై కోర్టునకు హాజరై మీకు గల అక్షేపణలను తెలుపగలరు, లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానంచేయగలరని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా:- 20-12-2024

ఇట్లు
చాగంటి వీరాంజనేయ చౌదరి,
సయ్యద్ మహమ్మద్ ఖాశిం.
వాది తరపు న్యాయవాదులు, వినుకొండ.
సెల్.నెం. 9848021892, 98480 21892

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No. 59 / 2021

Between :
M/s. Shri Ram Chits (P) Limited,
Addanki Branch ...Disputant
And
Chennuaplli Srinivas Rao ... Opponents

2nd Opponent is **Ogeti Veeranjenyulu,** S/o Venkatewarulu, Aged about 38 years, Hindu D.No.-4/62 1st ward Goduvani Palem, korisapadu mandal, Prakasam Dt, Readymade shop, main road, Adanki Village & Mandal,Prakasam Dt.

3rd Opponent is **Makkanna Bapa Rao,** S/o **Subba Rao,** Hindu, APSRTC Driver. Damavari Palem,Adanki post & mandal, Praksam dt.

Whereas the above named disputant has instituted a claim forRecoveryof **Rs.1,49,836/-** (Rupees one lakh forty nine thousand and eight hundred thirty six only)against you, you are hereby Summoned/Noticeto appearinthis Tribunal (Deputy Registrar of Chits) inperson onthe **21-12-2024** at O/o Deputy Registrar Of Chits, Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS,
ONGOLE, PRAKASAM DIST.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No. 62/ 2021

Between :
M/s. Shri Ram Chits (P) Limited,
Addanki Branch ...Disputant
And
Rajavarapu Venkat Rao ...Opponents

1st Opponent is **Rajavarapu Venkat Rao,** S/o **Ramaiah,** Tailor Colony, Podili vill & Post & Mandal ,Prakasam Dt .

2nd Opponent is **Gurrala Siddaiah,** S/o **Narsaiah,** D. No-1/2/130/A Katagadda, Giddaluru mandal ,Prakasam Dt.office -: SG at MPPS School,Danterapalli, Giddaluluru MD. Emp Id- 0727505

3rd Opponent is **Ogeti Veeranjenyulu,** S/o **Venkatewarulu,** Aged about 38 years, Hindu D.No.-4/62 1st ward Goduvani Palem, korisapadu, ,Prakasam Dt.

Whereas the above named disputant has instituted a claim forRecoveryof **Rs.84,764/-** (Rupees Eighty Four thousand and Seven hundred Sixty Four only)against you, you are hereby Summoned/Noticeto appearinthis Tribunal (Deputy Registrar of Chits) inperson onthe **21-12-2024** at O/o Deputy Registrar Of Chits, Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS,
ONGOLE, PRAKASAM DIST.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No. 56/ 2021

Between :
M/s. Shri Ram Chits (P) Limited,
Darsi Branch ... Disputant
And
Palle Pogu Koteswara Rao
and others ...Opponents

1st Opponent is **Palle Pogu Koteswara Rao,** S/o **Dellaiah,** 12-197-3 Indra Nagar, Pernamitta, Santhanuthalapadu, Prakasam Dt.

2nd Opponent is **Munnagi Lukaiah,** S/o **Prasadra Rao,** C/18 Block 40, Police Quarters, Ongole, Prakasam DT.Office-: Work as Asst. Drill Instructor in PTC Ongole Department. emp ID- 0716188.

4th Opponent is **Jonnalagadda Veera Vijiya Raj Kumar Babu** S/o **Benjamin,** MIG-II 228, Housing Boarding Colony, DA govt. Polytechnical Collage, Ongole, Prakasam DT.Office-: Work As Police Constable AR-1982 in AP police

Whereas the above named disputant has instituted a claim forRecoveryof **Rs.24,694/-** (Rupees Twenty Four Thousand and Six hundred Ninty Four only)against you, you are hereby Summoned / Noticeto appearinthis Tribunal (Deputy Registrar of Chits) inperson onthe **21-12-2024** at O/o Deputy Registrar Of Chits, Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS,
ONGOLE, PRAKASAM DIST.

కేరళ పట్ల వివక్ష తగదు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - రేపల్లె

కేరళ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, కేరళ ప్రజలకు ప్రజాతంత్ర వాదులందరూ అండగా నివాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ కోరారు. కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాలు నాయకులు మాట్లాడుతూ కేరళ ప్రజల హక్కులు పరిరక్షించాలన్నారు. కేంద్రం ప్రభుత్వం బీజేపీ యేతర ప్రభుత్వాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కేరళలో సిపిఎం నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రభుత్వానికి అనేక ఆటంకాలు,అడ్డంకులు కల్పిసుందన్నారు. చట్టపరంగా రావాల్సిన నిధులు కూడా విడుదల చేయటం లేదని తెలిపారు. సుప్రీంకోర్టు ఒత్తిడితో కొద్దిమేర నిధులు విడుదల చేసినటుల తెలిపారు. అప్పులు చేయడానికి అనుమతించడం లేదన్నారు. గవర్నర్ అడ్డం పెట్టుకుని రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను తొక్కిపెడుతున్నారు. భారత దేశ రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఘాతం కల్పిస్తున్నది.రాష్ట్ర విషయాల్లో ముఖ్యంగా అత్యంత బలవంత మైనటువంటి సహకారరంగం ఉన్న కేరళ రాష్ట్రంలో సహకారరంగాన్ని నాశనం చేయడానికి కేంద్రం కంకణం కట్టుకుందని ఆరోపించారు. కేంద్రప్రభుత్వ చర్యలను దేశవ్యాప్తంగా ప్రజలందరూ ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాలు విద్యార్థి, యువజన, కార్మిక,రైతు సంఘం,ఐద్వా, యుటిఎఫ్ నేతలు కెవి.లక్ష్మణరావు, ఎల్.గోపీ,కె.ఝాన్సీ,కె.సాయి ప్రసాద్, జె.ధర్మరాజు,కష్ణ ప్రసాద్, దానియేలు తదితరులు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

14న కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి బాపట్ల

నరసరావుపేటలోని వాగ్దేవి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఈనెల 14న ఉమ్మడి గుంటూరు జిల్లా 50వ జూనియర్స్ కబడ్డీ బాలురు, బాలికల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా కబడ్డీ కార్యదర్శి మతెన సుబ్బరాజు బుధవారం తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తమ ఆధార్ కార్డును తీసుకు రావాలని ఆయన తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్టూరు

స్థానిక వెంకయ్య వద్ధాశ్రమంలోని వద్ధులకు దాతలు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. చీరాల పట్టణానికి చెందిన కావలి వన్ టౌన్ సిఐ ఫిరోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తమ తల్లిదండ్రులు నూర్జహాన్, అస్సలామ్ పేరుతో దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గడ్డం మస్తాన్‌వలి, పోలీస్ శాఖ సిబ్బంది నాగూర్ వలి, పీరువలి, కాలేషా, అబ్దుల్ కలాం, రషీద్ ఆశ్రమ నిర్వాహకుడు శివ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి- మార్టూరు

మార్టూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అదే కళాశాలలో గణిత శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న చిలకా దేవదాసు తన సొంత నిధులతో మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాలలలో ఉత్తీర్ణతా శాతం పెంపొందించడం కోసం సంకల్ప్ -2025లో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డు రూపొందించిన మెటీరియల్స్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత దేవదాసును కళాశాల ప్రిన్సిపాల్ డివి. శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

13న జాబ్‌మేళా

ప్రజాశక్తి- పర్చూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం మరియు సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి పి. ప్రణయ్ తెలిపారు స్థానిక ప్రభుత్వ జూనిర్ కళాశాలలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిరుదోగ్య యువతీ, యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యేవారు బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు 63027 64962, 79896 97996 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

బాపట్ల : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఉపాధి కార్యాలయం, సీడాప్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ అధికారి పి.ప్రణయ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. బాపట్లలోని దరివాద కొత్తపాలెం స్కిల్ కళాశాల (లక్షిత బయో రిసోర్సెస్)లో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాకు వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. నిరుదోగ్య యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

16 నుంచి చిత్రలేఖనంపై శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కతిక శాఖ సౌజన్యంతో కలశం ఫైన్స్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో శిల్ప, చిత్రలేఖనంపై శిక్షణా తరగతులు ఈనెల 16 నుంచి 22 వరకూ నిర్వహిస్తున్నట్లు కోర్స్ డైరెక్టర్ డి. అనూష తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. పెయింటింగ్ మెటీరియల్స్ ఉచితంగా అందజేయ నున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9182681614 సెల్ నంబరును సంప్రదించాలన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి- కొల్లూరు

మండల పరిధిలోని చిన్న పులివర్రు గ్రామానికి చెందిన వట్టికూటి హైమావతి, మందలపు ప్రణవికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. బాధితులకు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా సహాయనిధి చెక్కులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రావిలంక గ్రామంలో పరిశీస్తున్న తహశీల్దారు వెంకటేశ్వర్లు

ఆక్రమిత భూములు పరిశీలన

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండలం పోతర్లంక రెవెన్యూ పరిధిలోని రావిలంక గ్రామంలో ఆక్రమణలకు గురైన ఆర్‌సి భూములను తహశీల్దారు వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. గత నెలరోజులుగా రావిలంక సొసైటీ పరిధిలోని ఆర్‌సి భూములను కొంతమంది భూస్వాములు, కష్ణా జిల్లాకు చెందిన వారి ఆక్ర మిస్తున్నారు. భూముల్లోని చెట్లను నరికి సాగు చేస్తున్నారు. దీంతో సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాల పెద్దలు ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తహశీల్దార్ ,విఆర్ఒ, పోలీస్ సిబ్బంది ఆక్రమణకు గురైన భూములను పరిశీలించారు. ఆక్రమణ దారులతో మాట్లాడారు. భూములను వెంటనే ఖాళీ చేయాలని, లేకపోతే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోకలవానిపాలెం సర్పంచి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.కష్ణమోహన్ సిపిఎం మండల నాయకులు టి.సురేష్, పిల్లి రామారావు, రావి లంక గ్రామ పెద్దలు కంచర్ల కోటేశ్వరరావు, సుదర్శన రావు, రామారావు, జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి- వేమూరు

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని లక్ష్యాలను పూర్తి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. వేమూరు నియోజక వర్గం చుండూరు గ్రామం లోని బాబు కల్యాణ మండపంలో టిడిపి మండల స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివద్ధి సంక్షేమ దిశగా ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కూటమి ప్రభుత్వంలో..

మహిళలకు రక్షణ లేదు : వరికూటి

ప్రజాశక్తి - వేమూరు

కూటమి ప్రభుత్వంలో మహిళలు, బాలికలకు రక్షణ లేదని వైసిపి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తెలిపారు. కొల్లూరు మండలం కిష్కింద పాలెం ప్రభుత్వ పాఠశాలకు చెందిన సోషల్ ఉపాధ్యాయుడు 6,7 తరగతులు చదు వుతున్న 9 మంది బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించడం అమానుషమని వైసిపి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తెలిపారు. బాధిత విద్యార్థినులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులను బుధవారం కలిసి జరిగిన ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశోక్‌బాబు మాట్లాడుతూ విద్య వ్యవస్థను కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందన్నారు. లోకేష్ రచించిన రెడ్ బుక్ రాజ్యాంగ పాలన వల్ల రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. విద్యా బుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యా యుడు నెల రోజులుగా తొమ్మిది మంది విద్యార్థులను పట్ల అమానుషంగా లైంగిక వేధింపులకు పాల్పడం దుర్మార్గమని అగ్రహం వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థులకు రెండు రోజులలో న్యాయం జరిగేవిధంగా చూడా లన్నారు. లేని పక్షంలో న్యాయం కోసం పోరాడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో భట్టిప్రోలు,కొల్లూరు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

విజేతలకు అభినందిస్తున్న కళశాల యాజమాన్యం

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-వేటపాలెం

నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజిలో ఇటీవల నిర్వహించిన జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ ఇంటర్ కళాశాలల వాలీబాల్ – 2024 పోటీలలో తమ విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచినట్లుగా సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కె. జగదీష్ తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలలోని 28 కళాశాలల నుంచి వాలీబాల్ జట్లు పాల్గొనున్నట్లు తెలిపారు. ఫైనల్ పోటీల్లో సూరంపేట ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల జట్టు విజయం సాధించినట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన ఆర్. రమణ, జి.తేజా రెడ్డి, జి. మైఖేల్, కె. సన్నీ, కె. సాయి కుమార్, కె.డేని, డి. చంద్ర శేఖర్, కె. ఆంద్రూస్, టి.నాని, జి. సాయి. కష్ణ, యన్. చంద్ర శేఖర్, యం. రేవంత్‌ను కళాశాల ప్రిన్సిపల్ జగదీష్, వివిధ విభాగాధిపతులు, వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు, కళాశాల మేనేజరు ఆర్‌వి. రమణ మూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

జవాన్ మృతికి 'దామచర్ల' సంతాపం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆర్మీ జవాన్ మృతిపై ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు సంతాపం తెలియజేశారు. జమ్మూలో ల్యాండ్ మైన్ పేలి ప్రకాశం జిల్లాకు చెందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు. 30 మంది తోటి జవానుల ప్రాణాలు కాపాడి సుబ్బయ్య వీరమరణం పొందారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తికి యావత్తు దేశం గర్విస్తోందన్నారు. సుబ్బయ్య ఆత్మకు శాంతికలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 సెక్షన్ పరిధిలో వుడ్ కాంప్లెక్స్, యన్‌జిఓ కాలనీ, వేంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలలో గురువారం ఉదయం ఏడు గంటల నుండి ఉదయం 11 గంటల వరకు, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణం వల్ల విద్యుత్తు సరఫరా అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి.. సహకరించాలని కోరారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సీబీపీవో ఎం పద్మావతి తెలిపారు. ప్రకాష్ నగర్ మినీ అంగన్‌వాడీ (ఎస్టీ), చిన్న కొలుకులలోని అంగన్‌వాడీ ఆయా (బీసీ-బి), వీరభద్రాపురంలోని అంగన్‌వాడీ ఆయా (ఎస్సీ), పుల్లలచెరువు మండలంలోని యర్రబాలెంలో ఆయా (బీసీ-డి), అక్కపాలెం కార్యకర్త (బిసీ-డి), ఆయా (ఎస్టీ), నరజాముల ఆయా (ఎస్టీ), త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి ఆయా (బిసి-ఏ), హసనాపురం ఆయా (ఓసి) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఈనెల 23వ తేది సాయంత్రం ఐదు గంటలులోపు యర్రగొండపాలెంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఐనముక్కలలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని ఐనముక్కల, హసనాబాద్ గ్రామాలలో వ్యవసాయ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన కంది, మినుము, జొన్న పంటలను సందర్శించారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, విఏఏ శివ నాయక్, విహెచ్‌ఏ సుస్మిత, రైతులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండలంలోని ఐటివరం, చౌట పాచర్ల గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో గోపికృష్ణ, విఏఏ వసంతరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ ప్రణాళిక అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీల అభివద్ధి ప్రణాళికలపై శిక్షణ ఇచ్చారు. ఎంపిడివో నాసర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీల అభివద్ధి ప్రణాళికలు 2025-26కు సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన షాబీర్‌బాషా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జడ్పి కో ఆప్షన్ సభ్యుడు మర్యాద పూర్వకంగా కలిశారు. షాబీర్ బాషా మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాగానే జిల్లాకు రెండు రెసిడెన్షియల్ ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.

పెద్దదోర్నాల: వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని కార్యాలయంలో వైసీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిపి గుమ్మా పద్మజ భర్త గుమ్మా యల్లేష్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

పిఎం మత్స్యసంపద యోజన పథకంపై ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలు, నిధులు, అవగాహన పెంపుదలపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంరక్షణ, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఏ లాలన్‌సింగ్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య శాఖ, మత్స్య మంత్రిత్వ శాఖ, పశుపోషణ- పాడిపరిశ్రమ శాఖ, కేంద్ర ప్రభుత్వం కలసి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 8 జిల్లాలో ఫిషింగ్ హార్బర్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు పలు దశలలో ఉండగా, ప్రకాశంలో ఫిషింగ్ హార్బర్ స్థలం గుర్తించామన్నారు. ఈ పథకం ప్రఖ్యాతిని ప్రజలకు తెలియజేయటానికి 100 శాతం ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్ లో శిక్షణ, అవగాహన, సామర్థ్యం పెంపు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

14న సంగీత విభావరి

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

నాదయోగ సాంస్కృతిక సమాఖ్య ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఈ నెల 14న సంగీత విభావరిని జరుగుతుందని నిర్వాహకులు, ప్రజా గాయకుడు నూకతోటి శరత్‌బాబు తెలిపారు. సినీ అభ్యుదయ సంగీత విభావరి పోస్టర్‌ను సూర్యశ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మండవ మురళీకష్ణ ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఒంగోలు నగరాభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, మండవ సాయి సుబ్బారావు, ఎన్‌ఆర్‌ఐ వేమగుంట జగదీష్ బాబు, పర్వతనేని రామకష్ణ ప్రసాద్, కల్లం శ్రీధర్ రెడ్డి, జిఎన్‌వి రత్నకుమార్ పాల్గొన్నారు.

సిపిఎంను నిలబెట్టడంలో 'కోటయ్య' అలుపెరుగని పోరాటం

రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించిన 'పమిడి'

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రకాశం జిల్లా ఏర్పడక ముందు ఒంగోలు తాలూకా గుంటూరు జిల్లాలో భాగంగా ఉండేది. ఈ ప్రాంతంలో స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు నుండే కమ్యూనిస్టు ఉద్యమం ఉండేది. కామ్రేడ్ మోటూరు పరంధామయ్య, మద్దెల కేశవులు, సిఎల్.నారాయణ, పీసుపాటి రాఘవస్వామి, మాదాల నారాయణస్వామి, కొంగర కోటయ్య తదితరులు ఒంగోలులోని రంగుతోట ప్రాంతంలో ఒక చిన్న రూమ్‌లో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు నిర్వహిస్తుండేవారు. 1937లో కొత్తపట్నంలో జరిగిన వేసవి రాజకీయ పాఠశాలకు వీరిలో కొందరు హాజరయ్యారు. 1943 ప్రాంతంలో ప్రస్తుతం సిపిఐ ఆఫీసు ఉన్న భవనంలోకి పార్టీ ఆఫీసు మార్చబడింది.

1934 జనవరి 12న నేటి టంగుటూరు మండలం, పొందూరు గ్రామంలో ఒక ధనిక రైతు కుటుంబంలో పమిడి సుబ్బయ్య, సంపతమ్మల రెండవ కుమారుడిగా పమిడి కోటయ్య జన్మించారు. ఏడుగురు పిల్లల ఆ కుటుంబంలో చదువుకున్నది ఆయన ఒకరే. ప్రాథమిక విద్య కొణిజేడులో చదువుకున్న కోటయ్య 1947లో ఒంగోలులోని పివిఆర్ హైస్కూల్లో థర్డ్ ఫార్మ్‌లో చేరారు. కోటయ్యకు బంధువైన టంగుటూరుకు చెందిన బీనీడి వెంకట నరసయ్య ఆనాటికే కమ్యూనిస్టుగా ఉన్నారు. ఆయనతో ఏర్పడిన పరిచయాలు కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షించాయి. 1948-49 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఒంగోలు సబ్ జైల్లో ఉండగా వారికి జైలు వద్ద సహాయ కార్యక్రమాలు అందించే పని పార్టీ కోటయ్యకు అప్పజెప్పింది. ఆ కాలంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుండి భరద్వాజ అనే ఒక కామ్రేడ్ రహస్యంగా ఒంగోలుకు వచ్చారు. ఆయన వైద్య సేవల కోసం డాక్టర్ బివిఎల్ నారాయణ హాస్పిటల్‌లో చేరారు. వైద్యం చేయించుకుంటూ విద్యార్థుల్లో పార్టీ భావజాలాన్ని పెంపొందించే ప్రయత్నం చేయాలని పార్టీ ఆయనకు బాధ్యత అప్పజెప్పింది. కామ్రేడ్ మాదాల నారాయణస్వామితో కలిసి కోటయ్య ఆ ఆసుపత్రికి వెళుతుండేవారు. ఆ క్రమంలో కామ్రేడ్ భరద్వాజ 1949లో కోటయ్యకు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని ఇచ్చారు. అప్పటికి కోటయ్య వయసు 16 సంవత్సరాలు మాత్రమే.

1947 నాటి స్వాతంత్రాన్ని పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యంగా గుర్తించలేదు. 1950 జనవరిలో రిపబ్లిక్ డేకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రచారం చేస్తున్న సందర్భంలో ఒంగోలులోని జయరాం సినిమా హాల్ వద్ద పోలీసులు కోటయ్యతో సహా మరికొందరని అరెస్ట్ చేశారు. కోర్టు 15 రోజులు రిమాండ్ విధించింది. అదే ఏడాది మార్చి 9న కోటయ్య ఉంటున్న రూమ్ పై పోలీసులు దాడి చేసి మరోసారి నిర్బంధానికి గురి చేశారు. ఆ సమయంలో జామీన్ ఇచ్చేవారు లేక, బెయిల్ రాక ఎస్ఎల్సీ పరీక్షలు రాయలేకపోయారు. దానితో ఆయన చదువు ఆగిపోయింది. పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా మారారు. ఆ కాలంలో ఒంగోలు విద్యార్థి ఉద్యమ బాధ్యతను కోటయ్య చూశారు. నాడు విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి నాగభూషణం పిలుపు మేరకు గుంటూరు వెళ్లిన కోటయ్య తటిలో అరెస్టు నుంచి తప్పించుకున్నారు. ఆ సందర్భంలో అరెస్టు చేయబడిన కామ్రేడ్ భీమారావును పోలీసులు కాల్చి చంపారు. అటువంటి ప్రమాదం నుండి కోటయ్య బయటపడ్డారు. కోటయ్యతో పాటు పార్టీ నాయకత్వం 60 మంది నిర్బంధం నుండి తట్టుకునేందుకు 1948-51 మధ్య నల్లమల ఫారెస్ట్‌లో రహస్య జీవితాన్ని గడిపారు. ఉద్యమంపై నిర్బంధం వీడిన తర్వాత బయటికి వచ్చారు.

1953లో కొప్పోలులో జరిగిన పార్టీ ఒంగోలు తాలూకా మహాసభలో కమిటీ సభ్యులుగా కోటయ్య ఎన్నికయ్యారు. 1956లో తెనాలిలో జరిగిన జిల్లా మహాసభలో ఒంగోలు తాలూకా నుండి గుంటూరు జిల్లా కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు.

1951-52 ప్రాంతంలో ఆలకూరపాడులో ఒంగోలు తాలూకా పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. అక్కడ పొందూరు గ్రామానికే చెందిన కామ్రేడ్ కొంగర కోటయ్యను మొట్టమొదటి తాలూకా ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. కొంగర కోటయ్య గారి సోదరి శేషమ్మను ఇష్టపడిన పమిడి కోటయ్య 1953లో పొందూరు లోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కుటుంబసభ్యుల మధ్య దండలు మార్చుకుని వివాహం చేసుకున్నారు. అది ఆ రోజుల్లో పెద్ద చర్చనీయాంశమైంది.

దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమంలో 1964లో వచ్చిన చీలిక ప్రకాశం జిల్లాలో కూడా కమ్యూనిస్టు ఉద్యమానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆనాటికి జిల్లాలో పేరు మోసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా ఉన్న వారిలో ఎక్కువ మంది సిపిఐ వైపు వెళ్ళగా కొద్దిమంది మాత్రమే సిపిఎంతో ఉన్నారు. ఆ ప్రమాదం నుండి పార్టీని కాపాడుకొని నిలబెట్టుకుంటున్న క్రమంలో 1967-68లో వచ్చిన అతివాద దుందుడుకు వాద చీలిక సిపిఎంను తీవ్రంగా దెబ్బతీసింది. తాలూకా పార్టీ కార్యదర్శిగా ఉన్న కొంగర కోటయ్యతో పాటు సెక్రటేరియట్ సభ్యులుగా ఉన్న తవనం చెంచయ్య, ఇమ్మినేని వెంకటసుబ్బయ్య అటువైపు కొట్టుకుపోయారు. పూర్తి కాలం కార్యకర్త నలుగురిలో కోటయ్య ఒక్కరే మిగిలారు. విచ్ఛిన్న వాదం నుండి, అతివాద, మితవాద దాడుల నుండి వీరోచితంగా సిపిఎంను నిలబెట్టడంలో కోటయ్య అలుపెరగని పోరాటం సాగించారు. ఒకప్పుడు కమ్యూనిస్టు ఉద్యమానికి కోటలుగా ఉన్న అనేక గ్రామాలకు గ్రామాలు సిపిఎంకు దూరమైనటువంటి తరుణంలో ఒకవైపు ఈ విచ్ఛిన్న వాదనలు, మరొకవైపు ప్రభుత్వ నిర్బంధాన్ని తట్టుకొని ఏకైక నాయకుడిగా సిపిఎంను నిలబెట్టడంలో కోటయ్య పాత్ర చిరస్మరణీయమైంది. ఆయనకు తోడు పేర్నమిట్టకు చెందిన పాపని వెంకటసుబ్బయ్య, ముక్తినూతలపాడు చెందిన కొమ్మా వెంకటేశ్వర్లు, టంగుటూరుకు చెందిన పారా కోటయ్య, కారుమంచికి చెందిన మేడికొండ నరసయ్య, అమ్మనబ్రోలుకు చెందిన సూధన గుంట సింగయ్య, కూనంనేనివారిపాలెంకు చెందిన పమిడి వెంకయ్య సిపిఎంతో గట్టిగా నిలబడ్డారు. ఒంగోలులో నాగిశెట్టి రంగారావు, మన్నేపల్లి కోటేశ్వరావు లాంటివారు పార్టీకి అండగా ఉన్నారు. వీరి ఆసరాగా గ్రామాల్లో ఉన్న సంబంధాలు నిలబెట్టుకుంటూ 1970 నాటికి ఒంగోలు, ట్రంక్‌రోడ్ ప్రాంతంలో కొచ్చిన్ కేఫ్ ఎదురుగా ఉన్న వీధిలో ఒక చిన్న గదిని ఆఫీసుగా తీసుకొని పార్టీ పునర్ నిర్మాణాన్ని కోటయ్య ప్రారంభించారు. ఆయన చేసిన కషికి తోడు రాష్ట్ర పార్టీ అందించిన సహకారంతో 1972 నాటికి నక్సలైట్ ఉద్యమం వైపు కొట్టుకుపోయిన కొందరు ముఖ్యనాయకులు కామ్రేడ్ తవనం చెంచయ్య, ముప్పరాజు కోటయ్య, పఠాన్ మస్తాన్‌ఖాన్ లాంటివారు తిరిగి సిపిఎం వైపు వచ్చారు. ఈ బందాన్ని ఆసరా చేసుకుని కోటయ్య జిల్లాలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. అనంతరం ఎదురైన ఎమర్జెన్సీని తట్టుకొని ఉద్యమాన్ని కాపాడారు.

అప్పటివరకు ఒంగోలు తాలూకా కమిటీగా ఉన్న పార్టీని 1978లో కోటయ్య కార్యదర్శిగా జిల్లా కమిటీగా రాష్ట్ర పార్టీ నిర్ణయించింది. 1981లో ఒంగోలులోని రంగుతోట ప్రాంతంలో సిపిఎం జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. కోటయ్య జిల్లా ప్రథమ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రెండో మహాసభ పెరిదేపిలో, మూడో మహాసభ ఒంగోలులో జరగగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కోటయ్య 1990 వరకు కొనసాగారు. ఆ కాలంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఆయన పని చేశారు.

1978 ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘం పునర్ నిర్మాణంలో భాగంగా సంతనూతలపాడులో జరిగిన మొదటి మహాసభలో కోటయ్య కార్యదర్శిగా, తవనం చెంచయ్య అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అనంతరం రైతు ఉద్యమం మీద కేంద్రీకరణ పెట్టిన కోటయ్య జిల్లాలో పొగాకు రైతుల ఉద్యమానికి, సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం, గిట్టుబాటు ధరల కోసం, కరువు కాటకాల నుండి ప్రకాశం జిల్లా ప్రజలను కాపాడాలని జరిగిన ఉద్యమాలకు నాయకత్వం వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. అనేకమంది పార్టీ పూర్తి కాలం కార్యకర్తలుగా రావడానికి ఆయన కషి చేశారు.

1960 ప్రాంతంలో సంతనూతలపాడు సమితికి పార్టీ అభ్యర్థిగా ముండ్లమూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. దాని నిర్వహణ బాధ్యతలు చూసేందుకు పార్టీ బాధ్యుడిగా ఉన్న కోటయ్యను పొందూరు గ్రామ సర్పంచ్‌గా గెలిపించి సమితిని ఆదర్శవంతంగా నిర్వహించారు. పొందూరు నుండి అటు టంగుటూరు, ఇటు సంతనూతలపాడు, చీమకుర్తి, ఒంగోలు ప్రాంతాలంతా సైకిల్ మీదే తిరుగుతూ పార్టీ ఉద్యమాన్ని నిలబెట్టడంలో ప్రముఖ పాత్ర పోషించారు. తెలంగాణ పోరాట కాలంలోనూ 1964 ప్రాంతంలోనూ అనేక దఫాలు అరెస్టులు, జైలు, అజ్ఞాత జీవితం ఆయన ఎదుర్కొన్నారు. ఆటుపోటులను అధిగమించి జిల్లాలో సిపిఎంను సమున్నతంగా నిలబెట్టడంలో కోటయ్య చేసిన త్యాగం అజరామరం... స్ఫూర్తిదాయకం..

విద్యార్థులకు రాత పుస్తకాలు, సామాగ్రి పంపిణీ

విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని పోతవరం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకుంటున్న పోతవరం గ్రామ వాశి, పాఠశాల పూర్వ విద్యార్థి కోరె బాలరంగసాయి బుధవారం రూ.10వేల విలువైన రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, క్రేయన్స్ పంపిణి చేశారు. ఇంటర్మీడియట్ తనతో కలిసి చదువుకున్న ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి కోరిక మేరకు తాను చదివి పాఠశాల ఋణం తీర్చుకొనే అవకాశం కలిగిందనే సంతోషంతో అడిగినదే తడువుగా విద్యార్థులకు రాత పుస్తకాలు ఇచ్చినట్లు బాలరంగసాయి తెలిపారు. కార్యక్రమంలో కురిచేడు రాఘవేంద్ర విద్యా సంస్థ అధినేత, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రామారావు, దర్శి మానవత సంస్థ కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు బసంతి, ఖాసీం పాల్గొన్నారు.

శ్రీలలిత హాస్పిటల్ ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

శ్రీలలిత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

నరసరావుపేటకు చెందిన డాక్టర్ రాంబాబు నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఆమె వెంట టిడిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నరసరావుపేటలోని ప్రముఖ నాయకులు తదితరులు ఉన్నారు.

లాండ్రి హబ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కొండయ్య

హర్షి లాండ్రీహబ్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

చీరాల పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్ ఎదురు ప్రగడ కోటయ్య విగ్రహం వద్ద పేరాల శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన హర్షి లాండ్రీ హబ్‌ను ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య బుధవారం ప్రారంభించారు. లాండ్రీ హబ్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కొండయ్య కు శ్రీనివాస్ మౌనిక దంపతులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మాలలు ధరించిన భక్తులకు మండలంలోని అయ్యలూరి వారిపల్లి గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతులు అయ్యప్ప ఆలయంలో బుధవారం బిక్ష ఏర్పాటు చేశారు. తమ కుమారుడు భూమిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులపై దాడులు మంచిది కాదు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రస్తుత పరిస్థితుల్లో గతి తప్పి తరచుగా ఉపాధ్యాయులపై దాడులు పెరిగిపోతున్నాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో ఒత్తిడితో సతమతం అవుతుంటే మరో వైపు రకరకాల కారణాలతో దాడులు జరగడం ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై దాడులు జరగడం సమాజానికి మంచిది కాదన్నారు. తప్పు చేసిన ఉపాధ్యాయులను తగిన విచారణతో తప్పక శిక్షించే విధంగా చట్టాలు ఉన్నాయని, వాటిని పాటించాలని తెలిపారు. ప్రత్యక్ష దాడుల వలన జరగరానిది జరిగితే ఉపాధ్యాయ కుటుంబం వీధిన పడటమే కాకుండా, బాధ్యులు నిందితులయ్యే అవకాశం ఉన్నదన్నారు. ఈ అంశంపై తల్లిదండ్రులు తగిన విధంగా స్పందించాలని కోరారు. తల్లిదండ్రులు తరచుగా పాఠశాలలకు వస్తూ ఉపాధ్యాయులతో పిల్లల విద్యా బుద్ధులు, పాఠశాల నిర్వహణ మొదలైన అంశాలను చర్చిస్తూ ఉంటే ఉపాధ్యాయులపై దాడులు జరిగే అవకాశాలు ఉండబోవనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల రాయచోటి ప్రాంతంలో ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులను మందలించాడని ఇజాజ్ అనే ఉపాధ్యాయునిపై తీవ్రంగా దాడి చేసి ఆయన మృతికి కారకులయ్యారు. మరోచోట ఉన్మాదంతో ఉపాధ్యాయునిపై కత్తిపీటతో దాడి చేయడం, నేడు కొల్లూరు మండలం కిష్కిందాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిపై దాడి జరిగిన తీరు చాలా విచారకరమని అన్నారు. వీటన్నిటిని యుటిఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుడు తప్పు చేశాడని విచారణలో నిర్ధారణ జరిగితే చట్టప్రకారం తప్పక శిక్షించాలని పేర్కొన్నారు. అదే సందర్భంలో దాడులకు పాల్పడే వారిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా ఉంటే దాడులను అరికట్ట వచ్చునని తెలిపారు.

ఎట్టకేలకు వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని బొద్దికూరపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ల తరువాత వాటర్ ప్లాంట్‌కు రిపేరు చేశారు. దీంతో విద్యార్థుల దాహార్తి తీరుస్తుంది. 2020లో నాడు-నేడు పథకం క్రింద రూ.5లక్షల విలువైన వాటర్ ప్లాంట్‌ను పాఠశాలలో ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటి వరకు వాటర్ ప్లాంట్ రిపేర్ చేయమని గత వైసిపి ప్రభుత్వంలో సుమారు 25సార్లు విద్యాశాఖ ఉన్నతాధికారులకు, వాటర్ ప్లాంట్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశారు. కానీ స్పందన లభించలేదు. వాటర్ ప్లాంట్ పని చేయనందున విద్యార్థులు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల మంచినీటి అవసరాన్ని, సమస్యను నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వైవి రామిరెడ్డి వినుకొండ నుండి మెకానిక్‌ను పిలిపించి రూ.10వేల సొంత నిధులను ఉపయోగించి ప్లాంట్‌లో పాడైపోయిన సామానులను తెప్పించి రిపేరు చేయించారు. దీంతో

వాటర్ ప్లాంట్‌కు రిపేర్ చేయించిన చైర్మన్ రామిరెడ్డి

విద్యార్థులు, ఉపాధ్యాయుల దాహార్తిని తీర్చుటకు కృషి చేసిన ఎస్ఎంసి చైర్మన్ వైవి రామిరెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, గంగిరెడ్డి శ్రీను, సన్నపురెడ్డి అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి సుబ్బారావులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

వైఎస్ జగన్‌ను కలిసిన వైసిపి నేతలు

జగన్‌ను కలిసిన దర్శి అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి

ప్రజాశక్తి-దర్శి

తాడేపల్లిలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి నాయకులు, శ్రేణులతో బుధవారం కలిశారు. కార్యక్రమంలో శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కృషి చేస్తానని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

కొనకనమిట్ల : తాడేపల్లిలో జరిగిన వైసీపీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పలువురు వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, కొనకనమిట్ల జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీపీ మోరబోయిన మురళికృష్ణ, జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన కొనకనమిట్ల వైసిపి నాయకులు

గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

గోకులం షెడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లాలోని 25 మండలాలకు సంబంధించిన ఇసి లు, టిఎ, బిఎఫ్‌టిలతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గుర్తించిన పనుల వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ ప్రోగ్రెస్ ద్వారా రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ విజయలక్ష్మి

కోటయ్య నాయక్, ప్లాంటేషన్ మేనేజర్ కిరణ్, ఎపిఒలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్‌తో మాట్లాడుతున్న సానికొమ్ము శ్రీనివాసరెడ్డి

జగన్‌ను కలిసిన సానికొమ్ము

ప్రజాశక్తి - పొదిలి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు వైసిపి జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, వైసిపి నాయకులు గుజ్జుల గిరిబాబురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉన్నారు.

వధూ, వరులను ఆశీర్వదిస్తున్న బూచేపల్లి

వివాహ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక పొదిలి రోడ్‌లోని వేంకటేశ్వర కళ్యాణ మండపంలో వైసిపి కార్యకర్త దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి వివాహానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శాసన సభ్యులు, వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హాజరై నూతన వధూ, వరులను బుధవారం ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, నాయకులు చింతలపూడి శ్రీనివాసరెడ్డి, ఇత్తడి దేవదానం, కుందురు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

తహశీల్దారుకు అర్జీ ఇస్తున్న రైతులు

న్యాయం చేయాలని రైతుల వినతి

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ అధికారుల తీరుతో తీవ్రంగా నష్టపోయామని, తమకు న్యాయం జరిగేలా చూడాలంటూ సిఎస్ పురం గ్రామానికి చెందిన పలువురు రైతులు తహశీల్దారు డి మంజునాథరెడ్డిని వేడుకున్నారు. మండలంలోని కంభంపాడు, డిటిపల్లి గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిటిపల్లిలో జరిగిన సదస్సులో సిఎస్‌పురంకు చెందిన సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల నారాయణ, తోట శ్రీనివాసులు, సంగిచెట్టి అంకబాబు తదితర రైతులు 142/3 సర్వే నంబరులో తమకు అసైన్మెంట్ భూములు ఉన్నాయని అన్నారు. ఆ భూముల్లోని కొంత భూమిని బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో కోల్పోయామని, నష్టపరిహారం అంచనాలు తయారు చేయడంలో గత రెవెన్యూ అధికారుల వైఖరి కారణంగా తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. తమకు నష్టపరిహారం రాలేదని తెలిపారు. పొలంలో వేసి ఉన్న బోర్లు కూడా రోడ్డు నిర్మాణంలో పోయినట్లు చెప్పారు. ఉన్నతాధికారులకు విషయం తెలియజేసి తమకు నష్టపరిహారం అందించేందుకు సహకరించాలని కోరారు. కంభంపాడులో 5, డీటిపల్లిలో 7 అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఒలు విష్ణు నారాయణ, మాల్యాద్రి, మహమ్మద్ రఫీ, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ లావణ్య తెలిపారు. మండల పరిధిలోని కుందుర్రు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మొక్కజొన్న, వరి సాగు చేసిన రైతులు పంటల బీమా నమోదు చేయించు కోవాలన్నారు. వరికి ఎకరానికి రూ.126 రూపాయలు, మొక్కజొన్నకు ఎకరానికి రూ.106 ప్రీమియం చెల్లించాలన్నారు. పంటల బీమా నమోదు చేయించుకొనేందుకు డిసెంబర్ 15 వరకూ గడువు ఉన్నట్లు తెలిపారు. అనంతరం వరి పంట క్షేత్ర సందర్శన చేసి రైతులకు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ మాధురి, వ్యవసాయ సహాయకులు ఎ. శివాజీ, పశు వైద్య సహాయకుడు నాగరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

కారంచేడు : రబీ పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎఒ కె.సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని ఆదిపూడి ,ఎర్రం వారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేయించుకోవడం వల్ల రైతులు సాగు చేసిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలకు అమ్ముకోవచ్చునని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల పంట

బల్లికురవలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నష్టం జరిగినప్పుడు పరిహారం పొందవచ్చునని తెలిపారు. పంట బీమా నమోదు చేయించుకోవాలన్నారు. శనగకు ఎకరానికి రూ.84. వరికి రూ.126, మినుముకు రూ.60,పెసరకు రూ. 36, మొక్క జొన్నకు రూ.105, జొన్నకు రూ.38, వేరుశనగకు రూ.90 వంతున ప్రీమియం చెల్లించాలన్నారు. పంటల బీమా నమోదు చేయించు కొనేందుకు ఈనెల 15 వరకూ గడువు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గారావు, శారద ,బిందు మాధురి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బల్లికురవ : పంటల్లో తెగుళ్ల నివారణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని ఎఒ కుమారి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు చేశారు. వరి, మొక్కజొన్న శనగ సాగు చేసిన పంటలకు బీమా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

చీరాల : రైతులు కత్తెర పురుగు నివారణపై అవగాహన కలిగి ఉండాలని ఎఒ సుమతి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవినూతల, కావూరి వారి పాలెం గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు మరియు కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి : వరిలో ఉల్లికోడు తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని రామాయపాలెం, తిమ్మాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ వరిలో అక్కడక్కడ ఉల్లికోడు లక్షణాలు కనిపిస్తున్నట్లు తెలిపారు. దాని నివారణకు కార్బోసల్ఫాన్ 400 ఎంఎల్ ఎకరాకు లేదా ఫిప్రోనిల్ 400 ఎంఎల్ ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. ఈ నెల 15 లోపు పంటలకు బీమా చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దీప్తి ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఖాజాబి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

అనారోగ్యంతో పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి మున్సిపాలిటీలో మేస్త్రీగా విధులు నిర్వహిస్తున్న భోజకు ఆంజనేయులు (60) అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం మృతిచెందాడు. మృతుడికి భార్య శ్యామల, ముగ్గురు కుమారైలు ఉన్నారు. ఆంజనేయులు మృతదేహాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి.ఆదాం, అద్దంకి నాయకుడు గాలి భీష్మ, మున్సిపల్ కార్మికులు ఎర్రమోతు సుబ్బారావు, చింతా ప్రసన్న, జ్యోతి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

కిశోర వికాస కమిటీ సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి- పర్చూరు

బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని సిడిపిఒ సుభద్ర తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో కిశోర వికాస కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కిశోర బాలికలకు సంపూర్ణ ఆహారం ఆరోగ్యం, బాల్యవివాహాల, నిర్మూలన, లైంగిక వేధింపుల నుంచి రక్షణ గురించి తెలియజేశారు. ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ కిశోర వికాస కమిటీలు గ్రామస్థాయి నుంచి ఏర్పాటు చేయాలన్నారు. ఎంఇఒ వెంకటరామయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఎపిఎం రామకృష్ణ మాట్లాడుతూ కిశోర బాలికలకు వత్తి నైపుణ్య కోర్సులు గురించి తెలియజేశారు. జిల్లా ఐసిపిఎస్ లీగల్ అడ్వైజర్ మౌనిక మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి, హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సత్యనారాయణ, సిహెచ్ఒ ఎ. వరలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, కిశోర వికాసం కమిటీ సభ్యులు, అంగన్‌వాడీలు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- పర్చూరు

రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. మండల పరిధిలోని నూతలపాడులో గ్రామ సర్పంచి కాకర్లమూడి చిన్నయ్య అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ ప్రేమ్ కుమార్, సర్వేయర్ ఎన్. అరుణ, ఎండోమెంట్ ఇఒ దామా నాగేశ్వరరావు, డాక్టర్ ఏకాంబరేశ్వరరావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

చీరాల: భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ గోపీకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని బుర్లవారి పాలెంలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులలో పేర్లు మార్పులు, భూ సర్వే వివరాలు,పాస్ పుస్తకాలు, భూమి లాంటి సమస్యలు

చీరాలలో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దారు గోపీకృష్ణ

రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అర్జున్, ఆర్ఐ కుమార్, ఎండోమెంట్ మేనేజర్ శివ నాగ దాసు,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నగంజాం : మండల పరిధిలోని మున్నంవారి పాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై మొత్తం 14 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ప్రభాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండల పరిధిలోని కొమ్మాలపాడు గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కొమ్మాలపాడు గ్రామంలో తరతరాల నుంచి రైతులు సాగు చేస్తున్న అగ్రహారం భూములను సర్వే చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ అఖిలభారత రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మొహిద్దిన్ బాషా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం రైతులకు భూములకు హక్కు కల్పించి స్వాధీనం చేయలేదన్నారు. రెవెన్యూ సదస్సు ద్వారా హక్కు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి మోతాదు బాషా, గ్రామ సర్పంచి మోతాదు మహబూబ్ జాని ఖాదర్ మస్తాన్, మండల ప్రత్యేక అధికారి ఎం.రమేష్ బాబు, తహశీల్దార్ కె.రవిబాబు, ఆర్ఐ రామారావు, విఆర్ఒ కోటమ్మ, రైతులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘానికి.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని కొండమంజులూరు–2 నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలకు ఎన్నికల అధికారి తిరుమలశెట్టి యూన్సీ నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నోటిఫికేషన్ పత్రాలను అంటించారు. గ్రామంలో దండోరా వేయించారు. ఈ సందర్భంగా యూన్సీ మాటా డుతూ కొండ మంజులూరు–2 నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సంఘం పరిధిలో మొత్తం 12 టీసీలు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 14న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పోటీ చేసే రైతులు ఉదయం 8 గంటలలోపు నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అభ్యర్థులను గుర్తించి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఏకగ్రీవం కాక పోతే ఓటర్ల ఎంపికను బట్టి స్లిప్పుల ద్వారా గాని చేతులెత్తడం ద్వారా గాని ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన అభ్యర్థులు అదే రోజు సాయంత్రం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ టి. కరుణాకర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని పొట్టి సుబ్బయ్య పాలెం క్రిస్టల్ విలాస్ వద్ద ఇటీవల బైకుపై నుంచి పడిన ఘటనలో ఎర్రవరపు కళ్యాణ్ రామ్ అనే యువకుడు మృతిచెందాడు. అందులో భాగంగా మృతుడి కుటుంబ సభ్యులకు చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ రూ.2 లక్షల చెక్కును బుధవారం అందజేశారు. ఇదే ప్రమాదంలో గాయపడిన కంచర్లపల్లి వెంకట మనోజ్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ.50 వేల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ యువకుడు కళ్యాణ్ రామ్ మతి బాధాకరమని తెలిపారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిస్టల్ విల్లాస్ కాంట్రాక్టర్ కె. అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి బాబు తదితరులు పాల్గొన్నారు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- అద్దంకి

ఈనెల 20,21 తేదీల్లో నూర్‌బాషా(దూదేకుల)సంఘం నిర్వహిస్తున్న జనగర్జనను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. న్యాయవాది రఫీ కార్యాలయంలో పట్టణ మరియు మండల పరిధిలోని నూర్ బాషా సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జన గర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం పట్టణ గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్ రఫీ . నూరు బాషా సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి కొటికలపూడి శ్రీను, అద్దంకి పట్టణ అధ్యక్షుడు సుభాని, ఉపాధ్యక్షుడు షైక్ మాబు, షేక్ సైదా వలి, సంఘ నాయకులు. స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుపై అవగాహన

ప్రజాశక్తి - సంతమాగులూరు

దళారి వ్యవస్థ లేని మల్బరీ సాగు రైతుకు లాభదాయకమని ఉమ్మడి ప్రకాశం జిల్లా సెరికల్చర్ ఆఫీసర్ పి.సుజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని కొమ్మాలపాడు రైతు సేవా కేంద్రంలో మల్బరీ సాగుపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుజయ్ కుమార్ మాట్లాడుతూ మల్బరీ సాగు ద్వారా ఎక్కువ ఆదాయం సాధించవచ్చునని తెలిపారు. రైతులు మల్బరీ సాగు పై మక్కువ చూపాలన్నారు. పట్టు పురుగుల పెంపకంలో షెడ్ల నిర్మాణం, మల్బరీ తోటల పెంపకం పై అవగాహన కల్పించారు.ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ ఇబ్రహీం బాషా, ఎసిఒ శివ నాగిరెడ్డి, విఎస్ఎ ప్రసన్న, పాల్గొన్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని

సిపిఎం నేతల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-చీమకుర్తి

సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ డి హనీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా ఈ నెల 13వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమయ్యే భారీ ర్యాలీని, నాలుగు గంటలకు ప్రారంభమయ్యే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.కె.మాబు, జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు, వి.బాలకోటయ్య, సిహెచ్ వినోద్, మండల్ కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు కె.చిన్నపరెడ్డి, బెజవాడ శ్రీను, కొల్లూరు వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు, పొత్తూరి సురేష్, నల్లూరి కృష్ణయ్య పాల్గొన్నారు.

ఒంగోలులో సమావేశంలో పాల్గొన్న సిపిఎం నేతలు

ఒంగోలులో..

ఒంగోలు కలెక్టరేట్: ప్రకాశం జిల్లా సిపిఎం మహాసభలు చీమకుర్తి బిఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఈనెల 13, 14, 15 తేదీలలో జరుగుతాయని, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో గాంధీ నగర్ ఏరియా సిపిఎం సమావేశం జోన్ నాయకులు ఎస్‌డి హుస్సేన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో బివి రావు, షేక్ పీరు, దాసు, గురవయ్య, రావూరి శ్రీనివాస్, షేక్ జబ్బార్, జాన్ బాషా పాల్గొన్నారు.

కేరళ ప్రజలకు అండగా నిలుద్దాం..

- కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల బకాయిలు, ఇవ్వకుండా అలసత్వాన్ని ప్రదర్శిస్తూ కేరళ రాష్ట్రంపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇటువంటి విధానాలను ఖండిస్తూ కేరళ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం సిఐటియు, ఏఐకెఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో కేరళ రాష్ట్రం అన్ని విధాలుగా ముందుందన్నారు. ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల బకాయిలు, రూ.లక్ష కోట్లు ఇవ్వకుండా అలసత్వాన్ని ప్రదర్శిస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేరళ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతోందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం అక్షరాస్యతలో నూటికి 100 శాతం సాధించడంలో జయప్రదమైందన్నారు. పంచాయతీ వ్యవస్థ పటిష్టంగా అమలవుతుందని, 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తున్న రాష్ట్రం కేరళ అని తెలిపారు. కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి రైతులకి కూలీలకి రుణాలు ఇవ్వటంలో కేరళ ముందంజలో ఉందన్నారు. కేరళ రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి ఆ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తోందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీలో 20 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, ప్రజలకి ఏది అవసరమైతే వెంటనే తీర్చగలిగిన పంచాయతీ వ్యవస్థ అక్కడ ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక చట్టాలు తీసుకొస్తుంటే వాటికి వ్యతిరేకంగా మాట్లాడటంలో కేరళ నిలబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేరళ ప్రభుత్వం, ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం ఖండించింది. భవిష్యత్‌లో ప్రజలను భాగస్వామ్యం చేసి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి, రీజియన్ అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు, రీజియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఏపీఆర్ పిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, పోకల ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహా దీప ఉత్సవంలో జాగ్రత్తలు పాటించాలి

ఎస్‌పి ఏఆర్ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తమిళనాడు తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వర దేవాలయంలో ఈనెల 13న నిర్వహించనున్న కార్తీక మహాదీపం ఉత్సవంలో మహా దీపాన్ని దర్శించుకునే సమయం లో జాగ్రత్తలు పాటించాలని ఎస్‌పి ఏఆర్ దామోదర్ సూచించారు. తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి అధిక సంఖ్యలో ప్రజలు వెళుతున్న నేపథ్యంలో ఏపీ నుండి తిరువణ్ణామలై వైపు వెళ్లే భక్తుల తర లింపును సులభతరం చేయడానికి తమిళనాడు గవర్నమెంట్ వివరణాత్మక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్‌పి వివరించారు. తిరుపతి–చిత్తూరు మార్గాల నుంచి వెల్లూరు రోడ్డు మీదుగా తిరువణ్ణామలైకి వచ్చే కార్లు కోసం వేలూరు రోడ్డులోనే 13 కారు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారన్నారు. ఈనెల 12 ఉదయం 7 గంటల నుండి వెంగిక్కల్ థెంద్రాల్ నగర్ దాటి తిరువణ్ణామలై పట్టణంలోకి ఎటువంటి కార్లకు అనుమతి లేదని ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించారు. ఈ బస్టాండ్‌లు, కార్ పార్కింగ్‌లకు మార్గనిర్దేశం కోసం భక్తులు తిరువణ్ణామలై జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 9363622330కి 'హలో' అని వాట్సాప్ సందేశాన్ని పంపితే అక్కడికి చేరుకొనుటకు మొబైల్ కు గూగుల్ మ్యాప్ లింక్ ద్వారా మార్గదర్శకత్వం అందించబడుతుందన్నారు.

మెడిక్యూర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక రామ్‌నగర్ నాలుగో లైన్‌లో మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో విశేష అనుభవం గడించిన డాక్టర్ కె.శ్రీధర్‌బాబు, డాక్టర్ పి.శ్రీనాథ్ సారథ్యంలో అత్యాధునిక వైద్యసదుపాయాలతో ఈ హాస్పిటల్ ఏర్పాటుచేశారని చెప్పారు. కార్డియాలజీ వైద్యవిభాగం, ఆర్థోవిభాగం, ప్రసూతి విభాగాలతో పాటు ఇతర అన్ని రకాల వైద్యసేవలూ అందుబాటులో ఉన్నట్లు తెలి పారు. హాస్పిటల్‌తో పాటు క్యాథ్‌ల్యాబ్‌ను దామ చర్ల ప్రారంభించగా.. ఐసీయూను సంత నూతలపాడు శాసనసభ్యులు బిఎన్. విజయ్‌కుమార్, ఆపరేషన్ థియేటర్‌ని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఫార్మసీ ల్యాబ్‌ను ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జనరల్ వార్డును సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డాక్టర్లు కె శ్రీధర్‌బాబు, పి శ్రీనాథ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేస్తున్నామన్నారు. అందరికీ అత్యుత్తమ వైద్య సేవలు అందించటమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, 15వ డివిజన్ కార్పొరేటర్ గోపి, సిపిఐ జిల్లా నాయకులు ఎంఎల్.నారాయణ, ఒంగోలులోని ప్రముఖ వైద్యులు వీరయ్యచౌదరి, మణిబాబు, ఉమాపతి చౌదరి, ప్రకాష్ చవల, కాపా అనిల్‌కుమార్, ప్రణీత్, వంశీ, మాలకొండారెడ్డి, రంగసాయి, పామూరు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు రవళి, జ్యోత్స్న, మార్కెటింగ్ మేనేజర్ సుధాకర్ పాల్గొన్నారు.

మెడిక్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు విజయ్‌కుమార్, దామచర్ల, ఉగ్ర

సిఎంతో ఎస్పీ దామోదర్..

సిఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

అమరావతిలో కలెక్టర్ల సదస్సు అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులతో కలిసి సచివాలయంలో డిన్నర్ చేశారు. ఈ సందర్భంగా సిఎంతో మాట్లాడుతున్న ప్రకాశం ఎస్పీ దామోదర్..

- ప్రజాశక్తి, ఒంగోలు

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో తమీమ్‌అన్సారియా, మురళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్, బాపట్ల

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి పాల్గొన్నారు.

కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రకాశం కలెక్టర్ తమీమ్ అన్సారియా

కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న బాపట్ల కలెక్టర్ వెంకటమురళి

జిల్లాలోని బీచ్‌లను అభివృద్ధి చేస్తాం..

పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని బీచ్‌లను అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. బాపట్ల సూర్యలంక బీచ్‌ని స్థానిక శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మతో కలిసి నూకసాని బాలాజీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అన్ని రంగాలతో పాటు పర్యాటక రంగం కూడా కుదేలయిందన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివద్ధి చేస్తూ, దేశ విదేశాల నుంచి పర్యాటకుల్ని ఆకర్షించడానికి వీలుగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పర్యాటకాన్ని అభివద్ధి చేసి, ఆర్థిక వద్ధికి దోహదపడే లక్ష్యంతో ముఖ్యమంత్రి పర్యాటకాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తిస్తూ జీవో విడుదల చేశారన్నారు. బాపట్లలోని సూర్యలంక బీచ్ ని విశాఖ బీచ్ స్థాయికి అభివద్ధి చేయడానికి వీలుగా అనేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ సూర్యలంక బీచ్ అభివద్ధి కోసం కొన్ని సూచనలను తమ దష్టికి తీసుకుని వచ్చారన్నారు. పర్యాటకంగా అభివద్ధి సంస్థ తరపున సూర్యలంక బీచ్‌ని రాష్ట్రంలో అగ్రగామి బీచ్ గా తయారు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పర్యాటక రంగాన్ని మరింతగా అభివద్ధి చేస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం కొన్ని ప్రణాళికలను పర్యాటక అభివద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీకి అందజేశామని, సూర్యలంక అభివద్ధికి వారు కషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు, రైల్వే బోర్డు సభ్యులు అంగిరేకుల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో పర్యటిస్తున్న వర్మ, బాలాజీ